
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(1), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# బాలనాగమ్మ నాటకం


**(BALANAGAMMA NATAKAM)**

**[1]Dr. Marke Poloneyes and [2]S Rakesh**
[1]Assistant Professor, Head, Department of Telugu & Principal
University P.G Centre Kollapur, Palamuru University Mahabubnagar, Telangana
[2]Junior Lecturer in Telugu, Government Junior College Boys Mahabubnagar, Mahabubnagar District, Telangana, India

భారతదేశం సనాతన ధర్మాలకు పుట్టినిల్లని, నిత్యం వేద ఘోష వినిపిస్తుందని వేదికలపై వేదాలు వల్లించే పెద్ద మనుషులు కోకొల్లలు. కొన్ని వేల సంవత్సరాల క్రితం నరుల రూపంలో దేవుడు అనేక అవతారాలు ఎత్తి దుష్టులను శిక్షించాడని నేటి కాలంలో గుడులు కడుతున్నారు. కట్టించువారు ఎంతటి ఖర్కసులైననూ సమాజం పట్టించుకోదు. ఎందుకంటే మనది సనాతన ధర్మం ఆచరించే దేశం. నీచమైన పాలకులున్న ఈ భారతదేశంలో ప్రతీరోజూ నీచపు కృత్యాలే జరుగుతాయి. నేటి పాలకులకు తమకు జన్మనిచ్చి, పాలిచ్చి పెంచినది ఒక స్త్రీ అన్న స్పృహలేని మానవ లోకం.

మనదేశాన్ని ఒక స్త్రీ వాచకంగా సంభోదిస్తాం దీని పేరు భారతమాత. ప్రతి ఒక్కరూ భారత్ మాతాకి “జై” అని అంటాం. భౌగోళికంగా సరిహద్దులు పెట్టుకొని, ఆ భూభాగాన్ని ఎంతో పవిత్రంగా చూసుకుంటూ, అను నిత్యం “జే జే”లు కొడుతూ బ్రతుకుతున్నాం. ఈ భూ భాగంలో మనతోపాటే పుట్టిన సాటి స్త్రీని ఏవిధంగా గౌరవిస్తున్నాం. ఏ మేరకు రక్షణ కల్పిస్తున్నాం. మనం నివశిస్తున్న భూమి మీద మట్టిని నుదుట తిలకం దిద్దుకొని పూజించే మనం! ఈ మట్టి మీదే మనతో నివశిస్తున్న స్త్రీని ఎందుకు ఆరాధించలేకపోతున్నాం. మనం కూడా మనుషులమే అని అనుకొంటూ జీవించే జీవచ్ఛవల్లారా ! మనల్ని మనం ఏమని నిందించుకోవాలి.

పట్టపగలే కళ్ళెదుట రెండు, మూడు సంవత్సరాల వయసున్న పసికందులను, నరరూప రాక్షసులు కామ కోర్కెలు తీర్చుకొని హతమారుస్తుంటే శిక్షించలేని చీకటి బతుకులు మనవి. ఈ ఇలపై ఏ జంతువులకు, పక్షులకు లేని ఈ ధూర్త నైజమును ఏ ఆకాశ భగవంతుడు నిర్మూలిస్తాడు? ఆధునిక కాలంలో భారతదేశంలో నిత్యం స్త్రీలను వివస్త్రలను చేసి, సామూహిక అత్యాచారాలు చేసి చంపేస్తుంటే, ఏ పాలకుడు, ఏ పైవాడు వచ్చి ఆపగలుగుచున్నాడు. ముక్కుపచ్చలారని చిన్నారులను చిదిమేస్తుంటే ఇది మానవలోకమేనా ! అని సంధిగ్ధం కలుగుచున్నది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(1), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

బాలనాగమ్మ నాటకంలో మాయల 'ఫకీరు' కి కూడా కొంత నీతి ఉన్నట్లున్నది. పానుగంటి రాజు "కార్యవర్ధి" పట్టపురాణి మహా పతివ్రతయైన "బాలనాగమ్మ" మహా అందగత్తె అని తెలిసి, జంగమ దేవర వేషంలో వెళ్ళి బాలనాగమ్మను కుక్కగా మార్చి ఫకీరు గుహకు తెచ్చి మరలా మనిషిగా మార్చి బంధిస్తాడు. భూత, ప్రేత, పిశాచులతో పూజలు చేస్తూ మృత్యువును కూడా జయించాను అని అనుకుంటూ తన చేతి మంత్రదండంతో మాయలు చేసే మాయల ఫకీరుకి కూడా కొంత నీతి ఉన్నదని చెప్పవచ్చు. బాలనాగమ్మను బంధిస్తాడేకాని బలాత్కారం చేయలేదు.

**ఫకీరు :-** "ఫకీరు పాదుషావారు ఆహ్వానిస్తున్నారు రా నాగు! చూచావా మన అంతఃపురం. అవియే తరుగని ధనరాసులు అన్నీ నీ ఆధీనం అనుభవించు! అమరేశ్వరునకు సైతం అసాధ్యమైన యీ సకలైశ్వర్యాలకు అధికారిణివై శాంభవీ వరప్రసాద లబ్ధమగు యీ మాయా సామ్రాజ్యమునకు రాణివై, ఏడుకోట్ల భూత శక్తులకు నేతవై యీ నాగళ్ళపూడి గట్టుకు నెరజాణవై, ఫకీరు పాదుషాకు పట్టపురాణివై, నన్నూ నా రాజ్యాన్ని ఏలుకొవే నాగూ దా –నాగు – రా – ఫకీరు కౌగిలిలో కొన్ని శతాబ్దాలు అలాగే నిద్రపో ఊ... దా!"

**బాలనాగమ్మ :-** "దుర్మార్గుడా ! హాఁ పానుగంటి పశుపతీ !"

**ఫకీరు :-** "నాగూ ! నీ సౌందర్యం అనుభవించడానికే ఎంతో ప్రయాసపడి నిన్ను నా లోకానికి తెచ్చాను. నీ కోసం అహోరాత్రులు వేగిపోతున్నాను. నీ వెచ్చని కౌగిలికోసం, తియ్యని ముద్దు కోసం, కమ్మని నవ్వుకోసం తహ తహలాడిపోతున్నాను. ప్రపంచలో యే కాంతనూ మోహించని యీ కన్ను నిన్ను మోహించింది రా ! నాగూ !"

మాయల ఫకీరు ఆర్జించిన ధనరాసులను, తన అద్భుత శక్తులను, వజ్ర వైఢూర్యాలు, మరకత మణులతో, దివ్య శక్తులతో నిర్మితమైన తన సామ్రాజ్యానికి బాలనాగమ్మను రాణిని చేస్తానంటున్నాడు. అనంతమైన శక్తులు సాధించి, వీటన్నింటినీ నీవే శాసిస్తూ ఉండు అని అంటున్నాడు. తన జీవితాన్ని ఆనందపరచమంటున్నాడు. "నీ అందానికి దాసోహమవుతాను. నీ చిరునవ్వుల దరహాసం కోసం తహతహలాడుచున్నాను. నీ సౌందర్యానికి ముగ్ధుడునగు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(1), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

చున్నాను'' అని మాయల ఫకీరు బాలనాగమ్మ ప్రేమకోసం ప్రాధేయపడుతున్నాడు.

**బాలనాగమ్మ :-** "ఫకీర్ ! దగ్గరకు రాకుము. నాగమ్మను తాకితివా? నీ శిరస్సు వెయ్యి వ్రక్కలైపోతుంది."

**ఫకీరు :-** "నాగూ ! ఫకీరు సామాన్య మానవుడు కాదు సుమా! ప్రపంచమంతా ఒక్కటి, ఫకీరు చేతిలోని యీ మంత్రాల ఎముక మాత్రం ఒకటి. దీనిని మించిపోగలశక్తి పంచభూతాలకే లేదు. సప్త సముద్రాలు ఒక్కటైనా యిటున్న ఫకీరు కాలిని అటు కదపలేవు. నీకు తెలియదు పాపం! రా! నాగూ!."

మాయల ఫకీరు చేతిలోని మంత్రాల ఎముకతో ఏదైనా చేయగలడు. పంచభూతాలను కూడా తన ఆధీనంలో ఉంచగల శక్తి మాయల ఫకీరుకి ఉంది. అయినా బాలనాగమ్మను లోబరుచుకోవటానికే ప్రయత్నం చేస్తున్నాడు. బాలనాగమ్మను బలాత్కారం చెయ్యటం మాయల ఫకీరు అభిమతంకాదు.

**ఫకీరు :-** "నాగూ! ముప్పది మూడు కోట్ల దేవతలు దిగివచ్చినా నన్ను సమీపించలేరు నా అంతఃపురంలో - కాదు - నా కనుచూపుమేరలో వున్నంతవరకూ నిన్ను ఫాలాక్షుడు కూడా రక్షించలేడు అటు చూశావా! ఆ రాతి ప్రతిమలన్ని యెవరివో తెలుసా? నన్ను హతమార్చడానికి వచ్చిన నీ భర్తలాంటి మగధీరులు. ఇటు చూశావా? యీ యెండిపోయిన చెట్లన్నీ యెవరో తెలుసా? నన్ను తృణీకరించి నీలాగే సీతమ్మ సిద్ధాంతాలు పలికిన నానా దేశపు రాజకన్యలు రాళ్ళుగా, తేళ్ళుగా, మండ్ర గబ్బలుగా - మార్చబడి తరతరాల నుండి రక్షించే దిక్కులేక విధిలేక-గతిలేక ఫకీరు పాదఘట్టనలకు మూల్గుతున్నారు. నీకు తెలియదు పాపం రా నాగూ! రా!"

అనేకమంది రాజులు, రాణులు, బంటులను రాళ్ళుగా, ఎండిన మోడులుగా, రాతి ప్రతిమలుగా, తేళ్ళుగా మార్చివేశాడు. ఈ విషయాలు చెప్పి నాగమ్మను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. బాలనాగమ్మ మనోధైర్యాన్ని దెబ్బతీసి బలహీనురాలుగా చేసి, భయపెట్టి తనకు దాసోహం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. మాయల ఫకీరు తనకు నచ్చిన స్త్రీని బంధీగా మార్చాడేకాని ఆమె సీలాన్ని దోచుకోలేదు. పంచభూతాలను జయించే శక్తిని స్త్రీమీద ప్రయోగించలేదు. అనగా! రాక్షస ప్రవృత్తి కలిగిన ఫకీరులో కూడా స్త్రీ పట్ల

Cover Page
International Journal of Multidisciplinary Educational Research
ISSN:2277-7881(Print); Impact Factor :10.16(2026); IC Value:5.16; ISI Value:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:4(1), April 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అమానుషం లేదని గ్రహించవచ్చు అయినా కూడా పరాయి స్త్రీని మోహించే ఆలోచన రావటమే తప్పు. ఆ తప్పు కారణంగానే బాలనాగమ్మ కొడుకు చేతిలో మాయల ఫకీరు మరణిస్తాడు.

బాలనాగమ్మ నాటకంలో మాయల ఫకీరు నేటి నవ నాగరిక సమాజంలో మానవులకన్నా మిన్న అనిపిస్తుంది. భారతదేశంలోని మానవ దైనందిన జీవితంలో పసిపిల్లలను అత్యాచారాలు చేయడం! అందునా సామూహిక అత్యాచారాలు చేయటం, స్త్రీలను వివస్త్రలను చేసి నడిరోడ్డుపై ఊరేగించటం దానిని చూస్తూ నవ్వుకుంటూ నిలబడటం సర్వసాధారణంగా మారిపోయింది. జూదంలో ఓడిపోయిన స్త్రీని వివస్త్రను చేస్తుంటే శ్రీకృష్ణుడు ఆపగలిగాడు. అయినా తరువాత యుద్ధంలో అందరూ చనిపోయారు. ఇప్పుడు ఆ కృష్ణుడు లేడు, రాముడు లేడు! ఆ కథలు మాత్రమే ఉన్నవి. ఆ కథలు విన్నవారు మాత్రమే ఉన్నారు. పాలకులకు పదవులు మాత్రమే ముఖ్యం, కాని మానవులు ముఖ్యం కాదా!

కొడుకులు చేస్తున్న తప్పులను దర్శించడానికి ఆనాడు పాలకులుగా, తల్లిదండ్రులు ఉన్న ధృతరాష్ట్రునికి గాంధారికి కళ్ళు లేవు. పుత్ర ప్రేమ అనే రసాయనం చెవుల్లో కూడా సీసంగా పోసుకున్నారు. అందుకే అందరూ యుద్ధంలో చచ్చారు. ఆనాడైనా! ఈనాడైనా! ఏనాడైనా! ఎవరైనా! ఘోరకృత్యాలకు గురైనప్పుడు ఏ మానవుడైనా “బాధను అనుభవించిన మనిషిలోకి పరకాయ ప్రవేశం చేసి బాధింపబడిన వ్యక్తిగా నిలుచున్నప్పుడు” మాత్రమే మనం మానవులం. రాష్ట్రపతికైనా, ప్రధానికైనా, మంత్రులైనా ప్రతి మానవుడు బాధింపబడిన మనిషి స్థానంలో నిలబడి ఆ బాధను అనుభవించాలి. అప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. ఈ లోకం నిలబడుతుంది, లేకుంటే మనిషి లేని మట్టి మాత్రమే మిగులుతుంది.

**ఉపయుక్త గ్రంథాలు :-**

**బాలనాగమ్మ నాటకం : రచన – విద్వాన్ కణ్వశ్రీ**